# ROLE ON ROAD SAFETY

**Usha Rama College** of engineering and technology conducted a road safety program to prevent accidents and to spread awareness on traffic rules. The traffic incharge officer **M.V.I.Ramanarao** has instructed the students on how to act when we come across accidents he said when someone has injured by an accident we should first inform the police and take care of them and check if there are any nearby hospitals. Also maintaining road Safety measures like wearing helmet and seat belts. Also said we must follow traffic rules without fail.

The principal Dr.G.V.K.S.V.Prasad has thanked **M.V.I.Ramanarao** and road safety trainer **M.Vasu** for bringing awareness in students and also informed all the students that it is important to have driving license.


ABN ఆంధ్రజ్యోతి

VIJAYAWADA

## రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

● మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమణారావు

**ఉంగుటూరు, నవంబరు 8:** రోడ్డు ప్రమాదాల బారి నపడకుండా వుండాలంటే ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమణారావు అన్నారు. మండల పరిధిలోని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమణారావు మాట్లాడుతూ, ప్రమాదం అనేది చెప్పిరాదని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహనాన్ని అప్రమత్తంగా నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో మనమందరం సమన్వయంతో కలిసి ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తులను రక్షించుకోవడంలో అందరూ బాధ్యతగా మెలగాలన్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, క్షతగాత్రుల పట్ల మానవతాదృక్పథంతో స్పందించాలని తెలిపారు. ఈ సందర్భంగా సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం, ట్రిపుల్‌రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, అధిక వేగంతో వాహనాలను నడపడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, రహదారి భద్రత ట్రైనర్ ఎం.వాసు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్న రమణారావు, పాల్గొన్న విద్యార్థులు

# రోడ్డు భద్రత ప్రమాణాలతో ప్రమాదాల నివారణ

**ఉంగుటూరు:** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమణారావు అన్నారు. తేలప్రోలు ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ప్రమాదం అనేది చెప్పిరాదని ఎవరైన రోడ్డు ప్రమాదంలో ఉంటే ఆ వ్యక్తిని రక్షించుకోవడం మన బాధ్యతగా పోలీసులకు తెలియజేసి, ఆసుపత్రికి చేరవేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, రహదారి భద్రత శిక్షకుడు వాసు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీహరి బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి అమరావతి Tue, 09 November 2021
https://epaper.sakshi.com/c/64236872

## ప్రమాదానికి గురైన వ్యక్తిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత..ఎమ్.వి.ఐ రమణారావు




**గన్నవరం, మహానగర్ న్యూస్ :** ప్రమాదం అనేది చెప్పి రాదని ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదానికి గురైన వ్యక్తిని రక్షించుకోవడం మన బాధ్యతగా వహించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమణారావు అన్నారు. సోమవారం ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్.వి.ఐ రమణారావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు బాద్యతగా మెలగాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పోలీసులకు సమాచారం ఇచ్చినంత మాత్రాన మన బాధ్యత తీరినట్లు కాదని, ప్రమాదానికి గురైన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే విధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ సూచనలు పాటించాలన్నారు. అతి వేగం మంచిది కాదని అన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా.ప్రసాద్, రహదారి భద్రత ట్రైనర్ ఎమ్.వాసు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఉషారామా కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినిమయం, దుష్ఫలితాలు అనే అంశాలపై అవగాహన

**ఉంగుటూరు (తెలుగుతేజం విలేఖరి)**



ఆత్కూరు పోలీసుల ఆధ్వర్యంలో తేలప్రోలు ఉషారామా కాలేజీ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినిమయం, దుష్ఫలితాలు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు విభాగం ఎసిపి శ్రీ విజయ్ పాల్ గారు, గన్నవరం. సర్కిల్ ఇన్స్పెక్టర్ కోమాకుల శివాజీ హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ప్రసాద్ గారు మరియూయాజమాన్యం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గన్నవరం సిఐ కోమాకుల శివాజీ దిశ మొబైల్ అప్లికేషన్ మరియూ సైబర్ నేరాల పై అవగాహన కల్పించగా, ఎసిపి శ్రీ విజయ్ పాల్ గారు, మాదక ద్రవ్యాల వినియు, చట్టం యొక్క పరిధి, యువత తీసుకోవాల్సి జాగ్రత్తలు అనే అంశాలపై అవగాహన కల్పించారు.




FIVE
REASONS
ISO 9001 : 2015 Certified Institution
ROAD SAFETY EDUCATION
SLOW
KIDS
ZONE
DRINKING
AND
DRIVING
KILLS
Save Lives
# SlowDown
LOVE SAFETY.
MARRY RULES.
DIVORCE SPEED.
Every speed has a consequence.
I pledge to #Slowdown